




సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు 10


# అమీర్‌పేట్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం

## స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి –బండి సంజయ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం అమీర్‌పేట్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతోకల్సి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ,ఏమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అంజిరెడ్డి, హెల్త్ సెక్రెటరి క్రిష్టియనా చోంగ్తు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోపాటు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సీపీ అవినాష్ మహంతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా సీపీ అవినాష్ మహంతి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఆయన అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. గజరావు భూపాల్, ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), డీసీపీలు, ఏడీ సీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకట్ స్వామి శంకుస్థాపన

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని టీ.అంజయ్యనగర్, శ్రీరాంనగర్, రహ్మత్‌నగర్ బస్తీలలో 4.63 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట్‌స్వామి పార్టీ నేతలతో కలిసి బుదవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని పాలన సాగిస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు, సంబంధిత శాఖ ఉన్నతధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే ప్రతి పక్ష నాయకుల నోర్లు మూతపడతాయి. అనంతరం మన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు అలాగే అర్హులైన ప్రతీ కుటంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా అందజేయాలో ఆలోచన చేయడానికి సమయం దొరుకుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ చైర్మెన్లు మాల్ రెడ్డి రాంరెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, ఉబేదుల్లా కోత్వాల్ , ఎంబీసీ చైర్మెన్ జరిపాటి జైపాల్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

## -తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందేశంలో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

## - వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులు, ఉద్యోగులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందనీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మిగతా 2లో

# ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని ఏక్ నెం. గల్లీలో ఆశీర్వాద్ క్లోత్ షో రూమ్ పక్క వీధిలో పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థాని కులు ఫిర్యాదులు రావడంతో టౌన్ ప్లానింగ్ అధికారులకు వార్త ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుపై వెళ్లిన అధికారులకు మాత్రం నిర్మాణదారుడు స్థానిక చోటామోటా నాయకుల పేర్లు చెప్పి విధులకు ఆటంకం కలిగిస్తున్నారని అధికారులు తెలుపుతున్నారు. మంగళవారం రోజునే ఉన్నత అధికారుల ఫిర్యాదు లమేరకు చిలకలగూడాలోని పరిమితులు మించి నిర్మిస్తున్న ఈ నిర్మాణాన్ని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి



**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆమె వేడుకలకు హాజరైన అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతం రాజరిక, నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది ప్రజా పాలనకు అడుగులు పడ్డాయన్నారు. అందువల్లే ఈ రోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటుందని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని మేయర్ అన్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 50 వేలకు పైగా రేషన్ కార్డులను పేద కుటుంబాలకు పంపిణీ ఇటీవలే చేసిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయలాంటి హైదరాబాద్ మహానగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత ఉన్నతంగా నిలపడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన, హెచ్-సిటీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ ప్రపంచంలోనే మేటి నగరంగా మారనుందని మేయర్ తెలిపారు.కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు కే వేణు గోపాల్, గీతా రాధిక, సిసిపి శ్రీనివాస్ , చీఫ్ ఇంజనీర్ లు సహదేవ్ రత్నాకర్, నిత్యానంద్, విజిలెన్స్ ఎఎస్పీ సుదర్శన్ , డీఎస్పీ నరసింహ రెడ్డి, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలమండి డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం సంస్థానం నుండి విమోచన పొందిన ఈ రోజు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సీతాఫలమండి డివిజన్ మధురా నగర్ కాలనీ లో భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు బ్రహ్మచారి జాతీయ జెండా ఎగురవేసారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి మాట్లాడుతూ నిజాం నవాబు, రజాకార్ల మెడలు వంచి ఆనాటి ఉక్కుమనిషి కేంద్ర హోంశాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలో ఆపరేషన్ నిర్వహించి ఈ ప్రాంతం విమెచన గావించిన రోజు 17 సెప్టెంబర్ అని ఆనాటి వీర తెలంగాణ పోరాటాలు నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఉందని మేకల సారంగపాణి అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని గత 25 సంవత్సరాల నుంచి అనేక రకాలుగా ప్రచారం నిర్వహిస్తుందని కానీ ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత నరేంద్రమోడీ జన్మదినం అయిన సెప్టెంబర్ 17ను కేంద్ర ప్రభుత్వం




అధికార లాంచనాలతో గత మూడు సంవత్సరాల నుండి నిర్వహిస్తుందని, కానీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీగాని, టీఆర్ఎస్ పార్టీ గాని అధికారికంగా ఎందుకు నిర్వహిస్తలేదో చెప్పాలని మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత తప్పకుండా 17 సెప్టెంబర్ ను అధికారికంగా నిర్వహిస్తామని మేకల సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రాజు సాగర్, హనుమంతు ముదిరాజ్, వనమాల శ్రీనివాస్, కయ్యం, ఈ.ఎల్. ప్రతాప్ కుమార్, నాగరాణి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్‌లో ఘనంగా ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత ప్రధాని నరేంద్రమోడీని జన్మదినోత్సవం పురస్కరిం చుకొని బుధవారం రోజున బౌద్ధనగర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో వారాసిగూడా చౌరస్తాలో మరియు అంబర్ నగర్ బస్తీలో ప్రమోద్ ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న డివిజన్ బీజేపీ మాజీ కార్పొరేటర్ స్వరూప రవిప్రసాద్ గౌడ్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా స్వరూప గౌడ్ మాట్లాడుతూ భారత దేశ రక్షణ కోసం జన్మించిన యుగపురుషుడు నరేంద్రమోడీ అని ప్రపంచ దేశాలు భారతదేశంపై కన్నెత్తి చూడడానికి భయపడుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, దత్తు, ప్రమోద్ నాగరాజు కుమార్, అగుల్ల శ్రీను, సినిమా రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల వీరత్వాన్ని, త్యాగాలను స్మరించుకుందాం

**స్వేఛ్చా స్వాతంత్ర్యాలను కాపాడుకుందాం – తెలంగాణ ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుందాం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చరిత్రలో జరిగిన ఒక సంఘటనను మనం తిరిగి మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చింది కానీ ఆ అదృష్టం అందరిని వరించలేదని, నిజాం నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ ప్రజలు మాత్రం స్వాతంత్ర్యం పొందడానికి మరో 13 నెలల సమయం వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. నాటి భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి రాజకీయ నాయకులు, జెఎన్ చౌదరి వంటి వ్యూహాత్మక ప్రతిభ కల్గిన వ్యక్తుల ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ పోలో ద్వారా పోలీసులు చేసిన పోరాటం ఫలితంగా హైదరాబాద్‌కు నిజాం నుంచి విముక్తి లభించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్యగౌడ్, సేవ పక్ష కన్వీనర్ భూపాల్‌రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీధర్‌రావు, బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌నాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, చందు, ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్‌గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, డివిజన్ సెక్రటరీ మహేందర్‌రెడ్డి, గౌరీశంకర్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, పార్టీ కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, నరసింహారెడ్డి, మురళి, మహిళా నాయకులు దేవికారాణి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, ఉమాశంకర్, శ్రీధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీసీబీలో తెలంగాణ పరిపాలన దినోత్సవం వేడుకలు



సనత్ నగర్,మేజర్ న్యూస్: తెలంగాణ పరిపాలన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) సనత్‌నగర్‌లోని తమ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి జి. రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిన నాయకులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ ప్రజాస్వామ్య విలువలు, ఐక్యత, దేశభక్తిని పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు టీజీపీసీబీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలిలోని అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ నాటి నిజాం మరియు స్థానిక భూస్వాముల నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందేందుకు తమ ప్రాణాలను అర్పించినటువంటి అనేక మంది తెలంగాణ సాయుధ పోరాట వీరులు , ముఖ్యంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, లాంటి ఎందరో వీరులు త్యాగ ఫలితమే తెలంగాణకు విముక్తి కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మరియు వి.ఇందిర, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, ఎన్సిసి ఏఎన్ఓ ధనరాజ్ మరియు కళాశాల అధ్యాపక, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవంలో బీజేపీ నేత గీతామూర్తి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలకు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతామూర్తి,సీనియర్ బీజేపీ నాయకులు ఉపేందర్‌రెడ్డి, ప్రసన్న, సుదర్శిని, దినేష్, ఆకెళ్ళ వియన్నాశర్మ, నాగరాజ్, పారస్‌జైన్, సత్యనారాయణ, ఉడుత నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతామూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోబీజేపీ ప్రభుత్వం వస్తే విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలను గీతామూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని కీర్తి మరింత ప్రపంచవ్యాప్తం కావాలని ఆమె ఆకాంక్షించారు.

## వచ్చే నెల 9 నుంచి హయత్ నగర్ జోన్ ఎఫ్ జి ఎఫ్ గేమ్స్




హయత్ నగర్, మేజర్ న్యూస్: వచ్చేనెల తొమ్మిదవ తేదీ నుంచి మెసేజ్ గేమ్స్ నిర్వహించనున్నట్లు సెక్రటరీ నిర్మల తెలిపారు. బుధవారం హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హయత్ నగర్, అబ్దుల్లాపూర్మెట్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ జోనల్ స్థాయి పోటీలు సకాలంలో, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎంపికైన జట్టును జిల్లా స్థాయిలో జరిగే పది జోన్ల స్థాయిలో పాల్గొనేట్టు పాఠశాల క్రీడాకారులకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో హయత్నగర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు ఉషాకిరణ్, జగన్మోహన్ రెడ్డి, మోహన్, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుక, యజ్ఞం బాగ్‌లింగంపల్లి మదర్ డైరీ పార్కు వద్ద ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్‌నేత ముఠాజయసింహ, తెలంగాణసాహిత్య అకాడమీ పూర్వ ఛైర్మెన్ జూలూరు గౌరీశంకర్,బీసీ కమిషన్ సభ్యుడు ఉపేంద్రాచారి,తెలంగాణ ఉద్యోగుల సంఘం ఛైర్మెన్ , విశ్వకర్మ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఏ.పద్మాచారి అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు –బైరోజు రవీంద్రాచారి, నారాబత్తుల జానయ్యాచారి, గోకులకొండ నర్సింహాచారి, సిరికొండ విజయభాస్కరాచారి, పడాల సుధాకరాచారి,దమ్మనపేట శ్రీనివాసాచారి, వలభోజు నవీన్‌చారి,కాళీదాసు చారి,ఎస్.కిరణ్‌కుమార్‌చారి,వలభోజు లావణ్య, తుమ్మనపల్లివిజయభాస్కర్, సరిత, సిరికొండ పద్మ,గీత తదితరులు ఈ యజ్ఞ వేడుక ఘనంగా నిర్వహించారు.

## హ్యాండ్ లూమ్ ఇండియా ..వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన సోషలైట్ కవితా జైన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ లూమ్ ఇండియా 2025 చేనేత వస్త్ర ప్రదర్శన సోషలైట్ కవితా జైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని కవితా జైన్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 22వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

## మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ పురోగతికి కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్ , సాంబశివరావు,అంకారావు, అబ్దుల్ రెహమాన్, రాములు యాదవ్, సత్యం, భుజంగం,అప్పలరాజు, ముక్తార్, నరసింహ,కృష్ణ యాదవ్, రవి, భాస్కర్, మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ ప్రశాంతి నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అశోక్, సుభాష్, రాజేష్, కృష్ణ, రమేష్, కుమార్, నరసింహ, సాయి, పవన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి బ్యాచ్ ఆగడాలను అరికట్టాలి : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : గంజాయి మత్తులో యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లింగోజిగూడ చౌరస్తాలో గుర్తులు తెలియని వ్యక్తి గంజాయి మత్తులో డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకర విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు గుర్తించి ధ్వసం చేస్తున్న వ్యక్తిని పోలీసులకు అప్పగించడాన్ని ఆయన అభినందించారు. ఘటనపై అక్కడ నిరసన కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా విచ్చలవిడిగా గంజాయి సేవించి రెచ్చిపోతున్న వారి ఆగడాలను అరికట్టాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

## సెట్విన్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..



చార్మినార్, మేజర్ న్యూస్: ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం పురాణీ హవేలీలోని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సెట్విన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1948, సెప్టెంబరు 17న రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. సెట్విన్ సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాథన్, సంస్థ ట్రైనింగ్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, చంద్రయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ...

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రి విశ్వకర్మ శివాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, గౌరవ అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండర్స్ రాజేష్ చారీ, భీష్మచారీ, ఉపాధ్యక్షులు నరసింహ చారీ, ఆశా కుమారి, శ్రీకాంత్ చారి, నాగ బ్రహ్మం, సలహాదారులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాములు చారి, సత్యనారాయణ, భరత్ కుమార్ చారి, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ఎస్.వి.రామారావు కన్నుమూత



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు, ఆర్ట్స్ డీన్, ప్రముఖ సాహిత్య విమర్శకులు ఆచార్య ఎస్.వి.రామారావు బుధవారం అస్వస్థతతో హైదరాబాదులో కన్ను మూశారు. 1941 జూన్ 5న వనపర్తి జిల్లా శ్రీరంగాపురం లో జన్మించిన ఆచార్య ఎస్వీ రామారావు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో తెలుగు భాషా సాహిత్యాల్లో స్నాతకోత్తర పట్టభద్రులై 1966లో తెలుగు శాఖ అధ్యాపకులుగా చేరారు. ఆచార్యులుగా, శాఖ అధ్యక్షులుగా పాఠ్యాంశం నిర్ణాయక మండలి అధ్యక్షులుగా,ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ గా సేవలందించి 2001వ సంవత్సరంలో పదవీ విరమణ చేశారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి పర్యవేక్షణలో తెలుగులో సాహిత్య విమర్శ-అవతరణ వికాసాలు అనే అంశంపై పరిశోధన చేసి 1973లో డాక్టరేట్ పొందారు. 23 గ్రంథాలు వెలువరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి సాహిత్య విమర్శ పురస్కారాన్ని, శ్రీకృష్ణదేవరాయ భాషనిలయం నుంచి దాశరథి పురస్కారాన్ని, జీవీఎస్ సాహిత్య పీఠం నుంచి విమర్శ పురస్కారాన్ని ,బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారాన్ని, బి.ఎన్.శాస్త్రి పురస్కారం,సారస్వత పరిషత్తు పురస్కారం, సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ పురస్కారం వంటి అనేక పురస్కారాలను అందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు కార్యవర్గ సభ్యులుగా, ట్రస్టు సభ్యులుగా, కేంద్ర సాహిత్యకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఎస్.వి.రామారావు సేవలందించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు అమెరికా నుంచి గురువారం రాత్రికి నగరానికి చేరుకుంటారు. 19వ తేదీ ఉదయం హైదరాబాదులో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆచార్య రామారావు మృతి పట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ కేవీ రమణాచారి, డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య,కోశాధికారి మంత్రి రామారావు, ట్రస్టు సభ్యులు చింతపల్లి వసుంధరారెడ్డి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సారస్వత పరిషత్తుకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ హేమంత్ బోడ?రే జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్,సర్కిల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS:RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR**

OS. No. 517 OF 2025

Between:-

Mr. Baddam Mahender Reddy & 2 Others ...Plaintiffs

AND

The Tahsildar, Gandipet Mandal& Another …Defendants

To,

All Concerned …Defendant No.2

Please take notice that, the above named Plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the only Legal heirs and successors of Late Baddam Lavanya Reddy @ A. Sridevi W/o. Mr. Baddam Mahender Reddy and D/o. Late A. Satyanarayana Reddy who died on 04.06.2019. The above suit is posted on 14.10.2025. if any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 A.M. by person or through an advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE HON'BLE COURT//

**VISHAL REDDY MUDDAM**
**RAHUL SHIVRAM MANE**
ADVOCATES
#D.No.4-6-84,
Rambagh Colony,Attapur (V),
Rajendra Nagar (M), Hyderabad-48
Cell Nos: 9666156561,
9701219192
(Counsel for the Plaintiffs)

**IN THE COURT OF THE HONBLE PRLDISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**

G.W.O.P. No. 61 OF 2025

Between:-

Mr. Baddam Mahender Reddy S/o. Baddam Balavanth Reddy, (In the Matter of Master Baddam Souriish Reddy, S/o. Baddam Mahender Reddy)

… Petitioner / Natural Guardian of minor

AND

All Concerned …Defendant

To,

All Concerned …Defendant

NOTICE TO GENERAL PUBLIC & ALL CONCERNED

Please take notice that, the above named Petitioner has filed the above petition under Sections 7 to 10 read with Sections 29 & 30 of the Guardians and Wards Act, 1890, and Section 8(2) of the Hindu Minority and Guardianship Act, 1956, seeking: (i)To appoint the Petitioner as Guardian of the minor i.e., Master Baddam Souriish Reddy, aged about 14 Years, in respect of his person and property and (ii)To grant permission to the Petitioner to sell the Minor's undivided share in the below mentioned petition schedule property, which the Minor is inherited from his deceased mother, Late Baddam Lavanya Reddy @ A. SrideviW/o. Baddam Mahender Reddy and D/o. Late A. Satyanarayana Reddy. Therefore, all persons having any objection or claim in respect of the said minor or his property mentioned herein, or otherwise, are hereby informed that the said petition is posted for hearing on 15.10.2025 at 10:30 A.M. before the said Hon'ble Court. Any person having an objection is required to appear before the said Hon'ble Court either in person or through an Advocate on the said date and time, failing which the matter will be heard and decided on merits.

PETITION SCHEDULE PROPERTY

All that the Plot Nos 213, 214, 215 & 216 in Survey Nos 346 to 355, Total admeasuring 769.00 Sq.Yds or 642.88 Sq.Mtrs, Situated at Narsingi Village, Gandipet Mandal (Erst While Rajendranagar Mandal) Ranga Reddy District Telangana State and Bounded as follows: North : Plot Nos 212 & 217, South, : Main Road Osman Sagar to Hyd, East : 30" Feet Wide Road, West : 30" Feet Wide Road

// BY ORDER OF THE HON'BLE COURT//

**VISHAL REDDY MUDDAM**
**RAHUL SHIVRAM MANE**
ADVOCATES
4-6-84, Rambagh, Attapur (V)
RajendraNagar (M), Ranga Reddy(D)
Hyderabad-48.
Cell No.9666156561, 9701219192.
(Counsels for the Petitioner)

# జవహర్‌నగర్‌లో ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు

▶▶ బిజెపి అధ్యక్షులు కర్లపుడి జోగారవు ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

▶▶ రక్తదాన శిభిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ప్రధాన మంత్రి నరేంద్రమోడి జన్మదిన వేడుకలు జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపి ఈస్ట్ జవహర్‌నగర్ అధ్యక్షులు కర్లపుడి జోగారవు ఆధ్వర్యంలో బుదవారం అంబేద్కర్‌నగర్‌లోని బస్టాప్ వద్ద రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ విచ్చేసి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు.ప ప్రధాని దేశానికి చేస్తున్న సేవలను కొనియాడారు. పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, పశ్చిమ శాఖ అధ్యక్షులు కమల్, కన్వీనర్ అనీల్ గుప్తా, నాయకులు మైపాల్‌రెడ్డి, గిరి, కత్తుల వెంకన్న, యాదగిరి, అశోక్, శ్రీధర్, కనకరాజు, లఖితయాదవ్, మాధవి, లత తదితరులు పాల్గోన్నారు.

## మూసినది తీరంలో రజకులకు కేటాయించిన స్థలాన్ని ఇతరులకు కేటాయించిన అధికారులమీద చర్యలు తీసుకోవాలి-కార్వాన్ ఎమ్మెల్యే

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూసినదితీరంలోని బెడ్‌లో స్థానిక రజకులకు ప్రభుత్వం కేటాయించిన 20 గుంటల స్థలాన్ని దేవాదాయ శాఖ అధికార,సిబ్బంది ఇతర వర్గానికి చెందిన ఏడుగురికి కేటాయించి, అట్టి స్థలంలో అక్రమంగా షెడ్ల నిర్మాణానికి తగిన అనుమతి ఇచ్చిన దేవాదాయ శాఖ అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకుని,ఈ స్థలంమీద పూర్తిస్థాయిలో విచారణ జరిపి,రజకులకు తగిన న్యాయం చేయాలని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా తగిన లేఖను రాశారు. కార్వాన్‌కు చెందిన మణికొండ విష్ణు తనకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ,మూసినది తీరంలో రజకులకు కేటాయించిన 20 గుంటల స్థలాన్ని వారు శాంతియుతంగా అనుభవిస్తున్నారని, ఈ భూమి విషయంపై 2022లో డబ్ల్యు.పి. నెం.20883 ప్రకారం హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, కోర్టు ఆదేశాలమేరకు ప్రతివాదులు నేటికి యధాతథ స్థితిని కొనసాగించాలని కోర్టు ఆదేశించడం జరిగిందని,దేవాదాయ శాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని కార్వాన్ ఏమ్మెల్యే రాసిన లేఖలో పేర్కొన్నారు. అయితే దేవాదాయ శాఖకు చెందిన అసిస్టెంట్ కమీషనర్ శేఖర్,అన్నపూర్ణ దేవాలయం ఈ.ఓ.ఇన్‌స్పెక్టర్లుకల్సి అన్నపూర్ణ దేవాలయం పేరిట రూ.10వేల రసీదు ఇచ్చి,20 గుంటల స్థలాన్నిఇతర వర్గానికి చెందిన ఏడుగురికి కేటాయించడంతో వారు షెడ్లను నిర్మించి, షెడ్లకు తగిన లాక్ చేశారని,ఈ విషయంపై ఓ దిన పత్రికలోకూడ ప్రచురించబడిందని, అయినప్పటికి ఈ భూమిలో ఏర్పాటు చేసిన షెడ్లను దేవాదాయ శాఖ అధికారులు తొలగించలేదని రాష్ట్ర మంత్రికి రాసిన లేఖలో వివరించారు. రజకులకు సంబంధించిన స్థలాన్ని ఇతర వర్గానికి చెందిన వారికి దేవాదాయ శాఖ అధికార,సిబ్బంది లీజు పేరిట ఏలా కేటాయిస్తారని దేవాదాయ శాఖ మంత్రికి మంగళవారం రాసినలేఖలో పేర్కొన్నారు. వాస్తవానికి ఈ స్థలంపై రాష్ట్ర హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, దేవాదాయ శాఖ అధికారులుమాత్రం ,కోర్టులో పెండింగ్‌లోఉన్న కేసును ఏమాత్రం పట్టించుకోకుండా తమకు



అనుకూలంగానున్న వారికి ఈ స్థలంలో షెడ్లను నిర్మించేందుకు లీజుకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఏమ్మెల్యే ప్రశ్నించారు. రజకులకే కేటాయించిన స్థలాన్ని లీజు పేరిట షెడ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ స్థలంపై ఫిజికల్ విచారణ జరిపి,అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలమేరకు స్టేటస్ కో ను అమలు చేసేవిధంగా తగిన చొరవ తీసుకోవాలని రాష్ట్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా దేవాదాయ శాఖ మంత్రికి రాసిన లేఖను మణికొండ విష్ణు,మణికొండ బాలమ్మ, సి.పి.ఐ. పార్టీ సీనియర్ నాయకుడు వాసం కుమార్, సీమల ఆశోక్,సీమల బాబు, సీమల జ్ఞాని పహిల్వాన్,సీమల ప్రేమ్‌కుమార్,సత్యనారాయణ,శ్యామ్‌లుకల్సి మంగళవారం నేరుగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయంకు వెళ్ళడం జరిగిందని,సకాలంలో కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో, ఇన్ వార్డులో లేఖను అందజేయడం జరిగిందని,గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నివాసానికివెళ్ళి కార్వాన్ ఏమ్మెల్యే రాసిన లేఖను అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

## విశ్వకర్మ, స్వర్ణకార సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిశ్వకర్మ, స్వర్ణకార సంఘం హయత్‌నగర్ వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పోరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్, నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, స్వర్ణకార సంగం రాష్ట్ర అధ్యక్షులు ఇంజమూరి రాఘవచారి లు హాజరై మానవాళి మనుగడ కోసం, శాంతి సమాజ నిర్మాణం కోసం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యజ్ఞ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో బొడ్డుపల్లి బాల బ్రహ్మచారి 50,116/ రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ యజ్ఞ కమిటి అధ్యక్షులు కందుకూరి ఉదయ్‌చారి, కొండోజు ప్రవీణ్‌చారి, కోశాధికారి గుంటోజు సతీష్‌చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు వెంకటచారి, గౌరవ అధ్యక్షులు రాగిఫణి సతీష్‌చారి, కమ్మదనం సంతోష్, చెన్నోజు కేశవ్‌చారి, సంఘ కమిటి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఫోటోరైటప్ః17 వి పురం-1,2లలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం సందర్భంగా సంఘ సభ్యులు......

అయ్యప్పకాలనీలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ పూజా కార్యక్రమం మహోత్సవంలో పాల్గొన్న కౌలె జగన్నాదం, విశ్వకర్మ ప్రముఖులు, పెద్దలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో భాగంగా బుధవారం బండ్లగూడ అయ్యప్పకాలనీలో శ్రీ మద్ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు కొంపోజు నరహరిచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోతసవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగి హాజరైన అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, చింతలపాటి నరహరి, ముత్తోజు మధు, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, శ్రీ మద్విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మొల్లేటి లక్ష్మీ జగదీశ్వరి, కాలనీ అధ్యక్షులు నరసింహాచారి, కోశాధికారి రామదాసు కృష్ణాచారి, కొంపోజు జంగాచారి, శశికళ, రాజుచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి, నర్సాపూర్‌లలో జరిగిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న జగన్నాదం మాట్లాడుతూ పంచదాయలు ఐక్యంగా ఉండి విశ్వకర్మల హక్కుల సాదన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## సేవా కార్యక్రమంలో కాంగ్రేస్ నేతలు ముందుంటారు : విజయలక్ష్మీ కంజర్ల



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. పేద ప్రజలకు సేవ చాయాలన్న తలంపుతో సామాజిక సేవ చేయడానికి కాంగ్రేస్ నాయకులు ఎల్లప్పుడు ముందుంటారని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ మంత్రి కంజర్ల స్వర్గీయ కంజర్ల లక్ష్మీనారాయణ యదవ కోడలు విజయలక్ష్మీ కంజర్ల స్పష్టం చేశారు. ఈ మేరకు శ్రీరాంనగర్‌లో గల ప్రభుత్వ ఉర్దూ మిడియం పాఠశాలలో ఆమే బుదవారం పేద విద్యార్థులకు స్కూల్ భ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అలాగే హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టలేకపోయాయి. కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మనమంతా కాంగ్రేస్ పార్టీకి అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తు విజయానికి సైనికుల్లా పని చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

## శారదానగర్ ఫేస్ -3 లో సమస్య పై అధికారులకు సిపిఎం వినతి

స్పందించిన అధికారులు - నీరు నిలువకుండా రోడ్డు వేస్తామని హామీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం శారదానగర్ ఫేస్ -3 రోడ్డు నెంబర్ 28లో నెలకొన్న అక్రమ నిర్మాణాన్ని సరిచేయాలంటు సిపియం నాయకులు జిహెచ్ఎమ్‌సి డిప్యూటీ కమీషనర్‌ను కోరారు. స్పందించిన డిసి ఈఈతో మాట్లాడడంతో ఐదుగురు అధికారుల బృందం బుధవారం కాలనీకి వచ్చి సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణంలో జరిగిన లోపాలను సరి చేస్తామంటు నీరు నిలవకుండా రోడ్డు వేస్తామన్నారు. అనేక కాలనీలలో వ్యక్తిగత పలుకుబడిని ఉపయోగించి చాలా మంది కాలనీ రోడ్లలో ఇండ్ల మధ్యలో నీరు నిలిచే విధంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారరని అలాంటి నిర్మాణాలపై ప్రజలు స్పందించాలని ఈ సందర్భంగా సిపియం నాయకులు కోరారు. స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన అధికారులను సిపిఎం డివిజన్ కమిటి పక్షాన డిప్యూటీ కమీషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు కీసరి నర్సిరెడ్డి, హయత్‌నగర్ శాఖ కార్యదర్శి ముషం నరహరి, సత్యనారాయణ, అరవింద్, విజయలక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్ పెట్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం




హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17 , తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని హాఫీజ్పేట్ చౌరస్తాలో హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే , బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎంఐఎం నాయకులకు వత్తాసు పలకడం, మైనారిటీ నాయకులకు భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదు, రాష్ట్రంలో రానున్న బీజేపీ ప్రభుత్వంలో తప్పక అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ సేవా పక్షం కన్వీనర్ , బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య ,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , ప్రధాన కార్యదర్శి రాజు ,బీజేపీ నాయకులు సురేష్ , శ్రీనివాస్, నరసింహ యాదవ్, రాజు యాదవ్, మహేష్ గౌడ్ , మల్లేష్ ,రామచంద్ర యాదవ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్లకు సూచించారు.బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పరిచిన తర్వాత ఎటువంటి విధ్వంసాలు జరిగాయి.. అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో ప్రజలకు చెప్పే బాధ్యత తీసుకోవాలని అన్నారు.. ఇప్పటికే ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్ద%శీ% నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,మందడి శ్రీనివాసరావు ,మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసుద్దీన్, శిరీష్ బాబురావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్.. ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్.. జనరల్ సెక్రటరీ షరీఫ్ పాల్గొన్నారు.

## అసలైన తెలంగాణ జాతిపిత సర్దార్ వల్లభాయ్ పటేల్ : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణకు స్వాతంత్రం తేవడంలో ముఖ్య పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేలే అసలైన తెలంగాణ జాతిపిత అని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తాలలో ఆమె జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని వీధి వీధిలో, వాడ వాడలా, ప్రతి కాలనీలో ఘనంగా జరపాలని కోరారు.ఆగస్ట్ 15న ఏ విధంగా అయితే స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటామో, అదే విధంగా తెలంగాణ విమోచన దినోత్సవం కూడా ప్రతి స్కూలులో, ప్రతి కాలనీలో ఘనంగా జరపా లని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఎందు కంటే తెలంగాణకి స్వాతంత్రం వచ్చిన రోజుని ప్రభుత్వాలు విస్మరించడం, ప్రజలకి చరిత్రను దాచిపెట్టడం సమాజానికి హానికరం అన్నారు. ప్రజలకి చరిత్ర తెలియ చెప్పకపోవడం గత 70 సంవత్సరాలుగా జరుగుతూనే ఉంద న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఈ పరిస్థితులో మార్పు రాలేదని, ఇక మార్చాల్సింది ప్రజలేనని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ శివగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగం లింగారావు, డివి జన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, ఓబీసీ అధ్యక్షులు కిరణ్, ఫణీంద్ర శర్మ, జనర ల్ సెక్రటరీలు శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత, వగ్గు మురళి,మహేష్, రమణ,రామకృష్ణ, మోహన్ రావు, సుధాకర్, రాజు, రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు, కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు మొత్తం ఇవ్వకుంటే ప్రభుత్వ భరతం పడతాం



- రూ.8 వేల కోట్లలో రూ .600 కోట్లు ఏ మూలకు సరిపోతాయి
- ఎనిమిది వేల కోట్లు ఇచ్చేవరకు ఉద్యమాన్ని విరమించం
- ఫీజు రియంబర్స్మెంట్ ను ఎత్తి వేసేందుకు కుట్రలు
- ఫీజుల్లో కమీషన్లు రావని ప్రభుత్వం నిర్లక్ష్యం
- దసరా తర్వాత కొత్త పంథా లో ఉద్యమం
- ముఖ్యమంత్రికి విద్యార్థులు అంటే చిన్న చూపు
- కాలేజీలతో సంబంధం లేకుండా విద్యార్థుల సంఘాలు ఉద్యమం చేయాలి
- ఎమ్మెల్యేలు, మంత్రులు సహకరించాలి
- విద్యార్థుల ఖాతాలో ఫీజులు వేస్తామనడం కుట్రలో భాగమే
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫీజుల బకాయిలు మొత్తం ఇవ్వకుంటే ప్రభుత్వ భరతం పడతామని, మొత్తం రూ. 8 వేల కోట్ల బకాయిల్లో రూ . 600 కోట్లు ఏ మూలకు సరిపోతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల ఫీజు బకాయిల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మాటలతో విరుచుకుపడ్డారు. మూసి సుందరీకరణకు లక్ష 50 వేల కోట్లు కేటాయిస్తామన్న ముఖ్యమంత్రి, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ను ఎందుకు విడుదల చేయడని ప్రశ్నించారు. కమీషన్లు వచ్చే కాంట్రాక్టర్లకు వేలకోట్లలో బిల్లులు చెల్లిస్తూ, పేద విద్యార్థుల చదువులకు అవసరమైన వందల కోట్లను ఎందుకు విడుదల చేయడని అడిగారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును ఎత్తి వేసేందుకు ప్రభుత్వం ఈ కుట్రలకు తెరలేపిందని ఆవేదన చెందారు. ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేసే వరకు ఉద్యమాన్ని ఆపమని దసరా తర్వాత కొత్త పంతాలో తమ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకంలో సంస్కరణలు అంటూ కొత్త కుట్రలకు తరలిపారని, విద్యార్థి ఖాతాలో ఫీజులు వేయడం అనేది ఆ కుట్రలో భాగమని చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ , విద్యార్థితో కలిపి జాయింట్ అకౌంట్ తెరవకుంటే ఈ విధానం స్కామ్ లో భాగమేనని వెల్లడించారు. ఈ 22 నెలల పాలనలో ప్రభుత్వం 2 లక్షల 30 వేల కోట్ల అప్పులు తెచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆదాయం నెలకు దాదాపుగా 20 వేల కోట్లగా ఉంది, అంటే మొత్తం నాలుగు లక్షల 50 వేల కోట్లు ఆదాయం ఎక్కడ ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కీముల్లో మంత్రులు 10% కమిషన్లు తీసుకుంటున్నారని ప్రభుత్వంలోని మంత్రే చెప్పిన విషయం గుర్తించాలని అన్నారు. కనుక మొత్తం ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే అన్ని విద్యార్థి సంఘాలతో కలుపుకొని తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్, రాష్ట్ర కన్వీనర్ మోదీ రాందేవ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ యాదవ్, ప్రజా సంఘాల అధ్యక్షుడు మణికంఠ, చికూరి లీలావతి, కల్లూరి వెంకట కౌశిక్, తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో కూకట్ పల్లి సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన్నారెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసి మూసాపేట్ సేవా ఇస్లావత్, డిప్యూటీ కమిషనర్ కూకట్ పల్లి గోవర్ధన్, కూకట్ పల్లి ఈఈ గోవర్ధన్ గౌడ్, జోనల్ కూకట్ పల్లి , మూసపేట సర్కిల్ అధికారులు పాల్గొన్నారు.



## వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ అద్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరుగబడ్డరోజు నిజాం పాలనను చరమగీతం పాడినరోజు అని అన్నారు. రజాకార్ల రక్కసిమూకలను అణిచివేసి తెలంగాణాను సాధించినరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఈ కార్యక్రమన్నీ అధికారికంగా జరపాక పోగా ఎంఐఎం కి కొమ్ము కాసినట్లు ఈ ప్రభుత్వం పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోపి,శేఖర్,సూరిబాబు, వెంకటరమణ, ప్రేమ్, లక్ష్మీ,రఘురామ్, గుప్తా,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన జేబీఎం చిల్డ్రన్స్ టీమ్‌ను సన్మానించిన మహేష్ కుమార్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జైపూర్‌లో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరం తితిలిలో పాల్గొన్న జేబీఎం తెలంగాణ బృందాన్ని అభినందించి, కొత్తగా ఎన్నికైన చిల్డ్రన్స్ టీమ్‌ను పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన, తెలంగాణలో రాబోయే జాతీయ శిబిరాన్ని స్వాగతించారు. అలాగే, రాష్ట్ర ఛైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఇన్‌ఛార్జ్ జేబీఎం తెలంగాణ జిట్ట సునీల్ కుమార్ యాదవ్‌లు కొత్త సంస్థ నిర్మాణంలో చేసిన కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో వి. సంతోష్ రాకేష్, కృష్ణ, అంబటి తులసి, ప్రవీణ్ కుమార్, మైత్రి.ఎ, రోహిత్, హర్షిత్, గీత పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు 'సీఎంఆర్ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

మౌలాలి డివిజన్‌కు చెందిన సుకన్యకు రూ. 60,000, జనార్ధన్‌కు రూ. 45,000 మరియు నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన దివ్యకు రూ. 21,000 మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్, మహ్మద్ ఉస్మాన్,వంశీ ముదిరాజ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌలీకర్ దినేష్ కుమార్,జీకే హనుమంతరావు, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివగౌడ్, సాయిగౌడ్, సుమన్ గౌడ్, మహేష్, సుధీర్, సుమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మొక్కుబడిగా కాకుండా అంతర్జాతీయ స్టేడియంలో ప్రొఫెషనల్ క్రికెటర్స్ ఆడే పిచ్ ల మీద టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 9, 10 తేదీల్లో నగరంలోని ఉప్పల్ స్టేడియంలో నిర్వహించనున్న ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ జెర్సీ తో పాటు ట్రోఫీ ను ఆయన బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్లో జరిగిన సన్నాహక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనకు కూడా క్రికెట్ అంటే ఎంతో ఇష్టమని అప్పట్లో బాగా ఆడేవాడినని ఫిట్నెస్ కారణాలతో ఇప్పుడు క్రికెట్ ఆడడం లేదని అన్నారు. సామాజిక చైతన్యం కోసం ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. చామల ఫౌండేషన్ ఫౌండర్ చామల ఉదయ్ చందర్ రెడ్డి తెలిపారు.మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఆరు టీంలు పాల్గొంటున్నాయని, సినీ సెలబ్రిటీల టీమ్ తో పాటు, పొలిటికల్ టీం, మీడియా టీం, పోలీస్ టీం, కార్పొరేట్స్ టీం, టీవీ నటుల టీం పాల్గొంటున్నాయని తెలిపారు. సామాజిక అంశాలను థీమ్ గా తీసుకొని ఈ టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. ఈ టోర్నమెంట్ ద్వారా వచ్చినందుకులను ఆర్మీ అమరవీరుల కుటుంబాలకు ఇస్తామని అన్నారు. సేవ్ వాటర్ సేవ్ ఎర్త్, సే నో టు డ్రగ్స్, క్లీన్ హైదరాబాద్, డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్ అనే స్లోగన్స్ తో ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ సినీ హీరోలు తరుణ్, సుధీర్ బాబు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు సినీ నటుడు రవి రెడ్డి, ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న వింగ్ కమాండర్ రాఘవ్, చామల ఫౌండేషన్ సెక్రటరీ భాను చందర్ రెడ్డి, ఆర్యవైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, జర్నలిస్ట్ మూర్తి, ప్రొడ్యూసర్ దామోదర్ ప్రసాద్, అమిత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హకీంపేట్ క్రీడా పాఠశాల విద్యార్థులకు అరుదైన గౌరవం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హకీంపేట్ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రతిభావంతుడైన విద్యార్థి సిద్ధోజు తుషార్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ టోర్నమెంట్‌లో తన ప్రతిభను చాటుకున్న తుషార్, తదుపరి జాతీయస్థాయి పోటీల్లో కూడా అద్భుతంగా రాణించి విజేతగా నిలిచాడు. జాతీయస్థాయి పోటీల్లో గెలుపొందిన తుషార్, అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఆసియా పోటీలకు ఎంపికై రాష్ట్రానికే కాకుండా దేశానికీ గౌరవం తీసుకొచ్చాడు. ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయ క్రీడల అనంతరం, ఆసియా పోటీల కోసం తిరిగి ఉత్తరాఖండ్ బయలుదేరిన తుషార్, తన క్రీడా ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు.హకీంపేట్ క్రీడా పాఠశాల నుండి కేవలం ఒకే ఏడాదిలో ఈ స్థాయి అంతర్జాతీయ వేదికపైకి ఎదగడం అరుదైన ఘనత. పాఠశాల యాజమాన్యం, కోచ్‌లు, తల్లిదండ్రులు తుషార్ సాధించిన విజయాన్ని గర్వంగా భావిస్తున్నారు.

ఈ సందర్భంగా ఫెన్సింగ్ కోచ్ సందీప్ మాట్లాడుతూ “తుషార్ మా పాఠశాలకు మాత్రమే కాకుండా మొత్తం తెలంగాణకు గర్వకారణం. అతని కృషి, క్రమశిక్షణ, పట్టుదల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఆసియా పోటీల్లో కూడా తప్పకుండా విజేతగా నిలుస్తాడనే నమ్మకం ఉంది” అని అభిప్రాయపడ్డారు.



తుషార్‌తో పాటు మరో విద్యార్థి హేమ కూడా హకీంపేట్ క్రీడా పాఠశాల నుండి జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో మెరిసి, ఆసియా వేదికకు అవకాశం పొందింది. వీరిద్దరూ కలిసి తెలంగాణ ప్రతిష్టను పెంచే అవకాశం దక్కించుకోవడం పాఠశాలకు ద్విగుణీకృత ఆనందాన్ని ఇచ్చింది.గ్రామీణ నేపథ్యంలో పెరిగి, కష్టపడి సాధించిన ఈ విజయాలు మరికొంతమందికి ప్రేరణగా నిలుస్తాయని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్.ఎం.పి పి.ఎం.పి లపైలు అక్రమ అరెస్టులు అమానుషంబి ఉక్కుల అశోక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ లో ఆర్ఎంపి ,పి.ఎం.పి లు రూప్నార్ రమేష్, మధుకర్, రవి కాంత్ లపై టీజీఎంసీ అధికారులు అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా అశోక్ ఉక్కుల మాట్లాడుతూ ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారి సేవలను గుర్తించి 1000 గంటల శిక్షణ తరగతులు పెట్టినారు.సర్టిఫికెట్ లు కూడా ఇస్తామన్నారు.ఆయన అకాల మరణం తో శిక్షణ ఆగిపోయింది.ఆ తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జోరుగా వుంది అందులో సంఘాలు మరియు సభ్యులు పాల్గొన్నాం. వారి ఎన్నిక ల మెను పేస్టు లో సహితం 1000 గంటల శిక్షణ సర్టిఫికెట్ లు జారీ చేస్తామని, ప్రత్యేక బడ్జెట్ కూడా కేటాయించి, ప్రత్యేక జీవో కూడా తెచ్చారు.కానీ వారు కూడా మమ్మల్ని విస్మరించినారు.అనంతరం ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తమ ఎన్నికల మెనుపేస్టు లో మాకు శిక్షణ, సర్టిఫికెట్ లు జారిచేస్తామన్నారు. హామీ ఇచ్చారు, మా రాష్ట్ర సంఘాలతో చర్చలు కూడా జరిపారు.

కానీ గత ఏడాది నుండి నేటి వరకు ఎటువంటి హామీ లభించకపోగా పైగా టీజీఎంసీ అధికారులు అక్రమ కేసులు పెట్టి వారిని అరెస్టు చేస్తూ మమ్మల్ని భయాందోళనకు గురించేస్తూ, ఇబ్బంది పెడుతున్నారు. మేము నకిలీలము కాదు, ప్రజలు గుర్తించిన ప్రజా సేవకులం, , ప్రజలు మమ్మల్ని వద్దనుకుంటే మేమే స్వచ్ఛందంగా మా సేవలను వదులుకుంటాము.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్య శాఖ స్పందించి తక్షణమే మాకు న్యాయం చేయాలనీ, మా పై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము. ప్రభుత్వము ఈ విషయం పై నేరుగా విచారణ జరిపి మా సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలనీ కోరుతున్నాం.

## డాన్ హై స్కూల్ డైరెక్టర్ వసి ఉర్ రెహ్మాన్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరానికి చెందిన 56 ఏళ్ల ఘనత గల డాన్ హై స్కూల్ కు తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా నగరంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అవార్డును ప్రదానం చేశారు. డాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ వసి ఉర్ రెహ్మాన్ ఈ అవార్డును మంత్రి చేతుల మీదుగా స్వీకరించారు. ఉపాధ్యాయుల కృషికి లభిస్తున్న ఈ గౌరవం మరింత బాధ్యతను మాకు కలిగిస్తుందని వసి ఉర్ రెహ్మాన్ అన్నారు.ప్రతి ఏడాది ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డులను అందజేస్తున్న క్రమంలో డాన్ హై స్కూల్ కు దక్కడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ జెండాను ఎగరవేసిన డీఈఓ రోహిణి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రోహిణి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవో నేత కేఆర్ రాజ్ కుమార్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కంటి సంరక్షణ కోసం విన్ విజన్‌తో గీతం అవగాహన




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం కమ్యూనిటీకి నాణ్యమైన కంటి సంరక్షణ ప్రయోజనాలను అందించడానికి హైదరాబాదు లోని విన్ విజన్ ఐ హాస్పిటల్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, గీతం, హైదరాబాదు ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు, గ్లాకోమా, కంటి శుక్లం, రెటీనా స్క్రీనింగ్ లతో సహా వార్షిక సమగ్ర కంటి పరీక్షలు విన్ విజన్ వైద్యుల బృందం చేపట్టనుంది. శస్త్రచికిత్సలు, ఇతరత్రా చికిత్సలు, కళ్లద్దాలు, మందులను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వాస్తవ రుసుములో ప్రత్యేక తగ్గింపు ఇవ్వనున్నారు. అంతేగాక, కంటి ఆరోగ్య అవగాహనపై కూడా విన్ విజన్ వైద్యులు దృష్టి పెడతారు. అందులో భాగంగా,గీతం ప్రాంగణం లోనే స్క్రీనింగ్ క్యాంపులు, డిజిటల్ ఐ స్ట్రెయిన్, కంటి సంరక్షణ, మెరుగైన దృష్టి వంటి వాటిపై చర్చా గోష్ఠులు, కార్యశాలలు నిర్వహిస్తారు.గీతం ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, మానవ వనరుల విభాగం ప్రతినిధి, అకడిమిక్స్ విభాగం అధికారులతో కలిసి ఈ ఒప్పంద పత్రాలను అందుకున్నారు. విన్ విజన్ తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కిన్నెర నిమ్మగడ్డ ప్రాతినిధ్యం వహించారు.

# నీటి వృధాకు 5000 జరిమానా

**ట్యాంక్ ఓవర్ ఫ్లో అయ్యి వీధిలోకి వచ్చిన వ్యక్తికి జలమండలి జరిమానా**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఓవర్ హెడ్ ట్యాంకు ఓవర్ ఫ్లో విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటి యజమానికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారాహిల్స్ లో జరిగింది.జలమండలి ఓ అండ్ ఎం డివిజన్:6, తట్టిఖాన పరిధి బంజారాహిల్స్ లో ఎ.రాజ్ కుమార్ (%జూచీ%:620611107) ఇంటి నంబర్: 8-2-682/%ూ%/1 రోడ్ నెంబర్ 12 అనే వ్యక్తి బోర్ వెల్ నీటిని ఓవర్ హెడ్ పంపు చేసే క్రమంలో, ట్యాంక్ నిండి నీరు ఓవర్ ఫ్లో అయి వీధిలోకి వచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు.అక్కడే విధుల్లో ఉన్న మేనేజర్.. నీటి వృధా గమనించి, ఎండీ అశోక్ రెడ్డి ఆదేశంతో నీటిని వృధా చేసినందుకు అతనికి నోటీసు అందించి, ఆ వ్యక్తికి రూ.5000 జరిమానా విధించారు.

## నూతన విగ్రహం ఏర్పాటు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఘటనపై అక్కడ నిరసన కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే దళిత సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని శాసన సభ్యులు సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.

### దీన దయాల్ నగర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్లో దీన్ దయాల్ నగర్ లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు బీజేపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కృష్ణాగౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, యాదగిరి, రమేష్, హరిప్రసాద్, అశోక్, సురేష్ బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# మేయర్ కృషితో... బస్తీకి రానున్న బడి

**- నెరవేరనున్న దశాబ్దాల బస్తీ ప్రజల కల - ప్రజల హర్షాతిరేకాలు**





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):బంజారాహిల్స్ డివిజన్ లోని శ్రీ రామ్ నగర్ కాలనీ బస్తీలో 7 వేలకు పైగా ప్రజలు నివసిస్తుంటారు. ఇప్పటివరకూ ఇక్కడ స్కూలు లేదు. బస్తీ ప్రజలు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి గతంలో తీసుకువచ్చారు.ఈ విషయంపై విద్యా శాఖ అధికారుల దృష్టికి మేయర్ తీసుకెళ్లగా స్థలం లేకపోవడంతో పాఠశాల ను ఏర్పాటు చేయలేకపోతున్నామని అధికారులు తెలిపారు.పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తుచేసుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాఠశాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్నిగుర్తించేందుకు అధికారులతో పలు దఫాలుగా చర్చించారు.ఈ క్రమంలోనే 4 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం 240 గజాలను కాలనీలో బడి భవన నిర్మాణానికి వీలుగా ఈ మధ్యనే గుర్తించారు.బడి భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వీలుగా శ్రీరాం నగర్ కాలనీ వాసుల సమక్షంలో
షేక్ పేట రెవెన్యూ అధికారులు
మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యాశాఖకు భూమి అప్పగిస్తూ సంబంధిత పత్రాలను బుధవారం అందజేశారు. మరోవైపు ప్రాథమిక పాఠశాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా సమర్పించారు. త్వరలోనే కలెక్టర్ నిధులతో విద్యాశాఖకు అప్పగించిన స్థలంలో బడి భవనం నిర్మించనున్నారు.

బస్తీ ప్రజల హర్షం

శ్రీరామ్ నగర్ కాలనీ లో బడి కోసం దశాబ్దాలుగా అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిశాం.బడి ఏర్పాటు కాలేదు. ఫలితంగా మా పిల్లలు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేది. ప్రైవేట్ చదువులు భారం అయ్యాయి. కొందరూ చదువుకు దూరమయ్యారు. మేయర్ దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించారు. బడి నిర్మాణానికి స్థల గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. త్వరలోనే మా కల సాకారం కానుంది. స్పందించిన మేయర్ కు మాకు కాలనీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

# ప్రభుత్వ శాఖల్లో దారుణమైన అవినీతికి కారకుడు కేసీఆర్ : ఆళ్ల రామకృష్ణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దాదాపు 400 అవినీతి కేసులను తెలంగాణ అవినీతి నిరోధక శాఖ నమోదుచేసింది . గతంలో కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో కేవలం 800 కేసులు మాత్రమే అనగా సగటున ఏడాదికి 80 కేసులు మాత్రమే నమోదు చేయడం జరిగింది.ఈ మొత్తం ఎనిమిది వందల కేసుల్లో దాదాపు అన్నిటిని అవినీతిపరుల నుండి తగిన మొత్తం తీసుకొని ఈ కేసులన్నీ నీరు కారుస్తూ ప్రాసిక్యూషన్ కు పంపించకుండా కేవలం శాఖా పరమైన విచారణ కు మాత్రమే అనుమతించి తెలంగాణలో అవినీతి ఊడలు మరింత ఎక్కువగా కావడానికి కేసీఆర్ కారణం అయినాడు . కెసిఆర్ వంటి అవినీతి చరిత్ర కలిగిన నాయకుడి నుంచి తెలంగాణ ప్రజలు మంచి ని ఆశించడం అత్యాశే. కెసిఆర్ కు మరొక దురభిప్రాయం ఉండేది, అదేమిటంటే తెలంగాణలో అవినీతి కేసులు నమోదు చేస్తే తెలంగాణ సమాజంలో తన ప్రభుత్వం మీద దురభిప్రాయం వస్తదనే ఉద్దేశంతో అవినీతి నిరోధక శాఖను కూడా నిర్వీర్యం చేశాడనడంలో ఏమాత్రం సందేహం లేదు.అవినీతిలో పట్టుపడ్డ వాళ్ళను శిక్షించడం కానీ వారి మీద తగిన చర్యలు తీసుకోవడం గాని పూర్తిగా విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వం ఈనాడు ప్రభుత్వ శాఖల్లో దారుణమైన అవినీతి జరగడానికి పూర్తి బాధ్యత వహించాలి.

ఒక చిన్న స్థాయి విద్యుత్ అధికారి అంబేద్కర్ దాదాపు రూ .200 కోట్ల రూపాయల అవినీతి సొమ్ముతో దొరికిపోవడం అంటే ప్రజా ప్రభుత్వాలు సిగ్గుపడాలి. ప్రభుత్వ నిఘాసంస్థలు సిగ్గుపడాలి.ఈ వైఫల్యానికి బాధ్యత తీసుకొని ప్రభుత్వాలు తమ బాధ్యత తీసుకొని వారికి వారే శిక్షలు విధించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు. అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి చాలా కేసులు నమోదు కావడం జరుగుతుంది ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ,ముఖ్యమంత్రి ,తదితరులు పెద్ద నాయకుల దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. వారు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఈ మూడు నెలల కాలంలో దాదాపు 1000 కోట్ల రూపాయల అవినీతి కేసుల్ని ప్రభుత్వం గుర్తించింది .ఇంకా అవినీతినిరోధక శాఖలో కేవలం 50% మంది సిబ్బంది తో మాత్రమే నడిపిస్తున్నారు అన్న వాస్తవం కూడా గుర్తించాలి. అవినీతి నిరోధక శాఖను మరింత బలపరచాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులుపెట్టి వీరందరిని శిక్షిస్తే తెలంగాణ పేద ప్రజలకి తెలంగాణ రాష్ట్ర విభజన ఫలితాలు పూర్తిగా చేరుతాయనేమడంలో ఏమాత్రం సందేహం లేదు . పేద ప్రజల సొమ్ముని అక్రమార్చన చేస్తున్న అవినీతిపరులందరినీ కూడా చెరసాలకి బందీలు చేయాలి. అలాగే నిఘా వ్యవస్థలన్నీ కూడా ఇవాళ సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది .విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియుప్రతి డిపార్ట్మెంట్లో ఉండే అవినీతి నిరోధక శాఖ ఇవన్నీ కూడా చేతులు ముడుచుకుని వాళ్ళ కూడా అవినీతితో చేతులు కలిపారా అన్నట్టుగా ఉంది. ముఖ్యంగా నేపాల్ లో జరిగిన ప్రజా ఆందోళన ,రాజకీయ నాయకులు మీద జరిగిన తిరుగుబాటును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మేల్కొని అవినీతిపరులను దగ్గర రానీయకుండా వారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ సమాజపు ఆగ్రహానికి గురికాకుండా జాగ్రత్త వహించాలి. ప్రజలు దగ్గర సేవ చేయడానికి వచ్చిన రాజకీయ నాయకులందరూ కూడా తమవంతుగా అవినీతిని పూర్తిగా విస్మరించకపోతే వారు ప్రజాగ్రహానికి గురి అవుతారనే కఠోర వాస్తవం గుర్తించాలి. ఇది పూర్తిగా ఎలక్ట్రానిక్ యుగం కాబట్టి క్షణంలో ప్రజలందరికీ అన్ని సమాచారాలు సోషల్ మీడియా ద్వారా చేరుతున్నాయి అనేది రాజకీయ నాయకులు ఎంత తొందరగా గుర్తిస్తే అంత శ్రేయస్కరం.

# విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, విశ్వకర్మ జయంతి పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు.

శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో చెల్లోజు యాదగిరి చారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన ఇంజినీరు విశ్వకర్మ అని, ఆయన జయంతిని రల పండుగగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఇప్పుడున్న ఆర్కిటెక్ అనేది గతంలోని కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, ఆచార్యుల నుంచి వచ్చిందన్నారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఆర్కిటెక్ ద్వారా ఎంతో అందమైన సామగ్రిని డిజైన్ చేసకుంటామని, ఆనాడు విశ్వకర్మ తన చేతితో అందమైన సామగ్రిని తయారు చేసి ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సురభి రమేష్ రావు విశ్వకర్మ కమిటీ సభ్యులు కమ్మరి రామకృష్ణ చారి, మానేపల్లి



గోపి చారి, మట్టేవాడా రమణాచారి, వల్లోజు భగవంతు చారి, నరసింహ చారి, ప్రముఖ చారి, కనకాచారి, గోనుగుంట్ల వెంకటేశ్వర చారి, సాగర్ చారి, శ్రీనివాస చారి, అలి వేలమ్మ భక్తులు విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఎస్పీ నగర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధ వారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సర్దార్ పటేల్ నగర్ లోని ఉక్కుమనిషి సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ గారి కృషితోనే అరాచక రజాకార్ల పాలన అంతమొంది తెలంగాణ ప్రజలు శ్వేత్చావాయువులు పీల్చుకున్నరన్నారు.అనంతరం ఆయన పేరెడ్ గ్రౌండ్స్ లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభుగుప్తా, నందుయాదవ్, భరత్, సుబ్బారావు, లక్ష్మణ్ రావు, మురళి గౌడ్, మాధవ్ యాదవ్,గిరి, రాజు, బాబాన్ సింగ్, ఏకె సింగ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ఆఫీస్ ఎదుట జాతీయ జెండా ఎగర వేసిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ వార్డ్ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నోరి సత్య మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ హజరై జాతీయ పతాకం ఎగర వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎంజీకె నయీమ్ ఖాన్, అరుణ్ లను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకా లను విజయవంతంగా అమలు పరుస్తోంద ని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టి వెనుకబడిన వర్గాలకి 42 శాతం రిజర్వేషన్లకి శ్రీకారం చుట్టిందన్నారు. సన్నబియ్యం సరఫరా అమలు చేస్తూ ప్రజల మన్ననల్ని పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, బ్రహ్మయ్య, రాము, రామకృష్ణ రత్నభూషణ్, నయీమ్, అరుణ్, జీహెచ్ ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ సభకు తరలి వెళ్లిన వివేకానంద నగర్ బిజెపి నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ 75 సంవత్సరాల విమోచన దినోత్సవం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరైన విమోచన దినోత్సవానికి డివిజన్ నుండి భారీ స్థాయిలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు మాత్రం నిజం రాచరికం తెలంగాణ ప్రజలకు మాత్రం స్వాతంత్రం రాలేకపోయింది. రజాకర్ల దాస్టికానికి తెలంగాణ మొత్తం శవాల గుట్టలుగా మారింది అని అన్నారు. ఆ సమయంలో అప్పటి కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ప్రారంభించి నిజం సైన్యాన్ని కేంద్ర బలగాలు హైదరాబాద్ సంస్థానాన్ని ఓడించి తెలంగాణ ప్రజలకు నిజాం నియంత పాలన నుంచి విముక్తి కలిగించారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడాని విస్మరించడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమానికి డివిజన్ నుండి భారీ స్థాయిలో పాల్గొన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలోని పంచశీల స్కూల్లో బుధ వారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగు రవేశారు. చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరసడెంట్ పంచశీల శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శాలిని, పవన్ శర్మ పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో డిబిఎస్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

## పిఎస్ఆర్‌కె భగవాన్








హైదరాబాద్, మేజర్‌న్యూస్ ÷ డిబిఎస్ బ్యాంక్ ఎటిఎం (డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ సింగపూర్ ఇండియా లిమిటెడ్) మంగళవారం ఉదయం రామకృష్ణ (ఉదాసిన్‌మట్), కూకట్‌పల్లిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద గౌరవ అతిథి అయ్యగారి వెంకటరామక రామకృష్ణ ముఖ్య అతిథి పిఎస్ఆర్‌కె భగవాన్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి దర్శన్, సుకేశ్, డాక్టర్ సంతోష్, నాని, చక్రవర్తి, శర్మ, చారి, వెంకటరత్నం, వెంకట్‌రెడ్డి, శంకరయ్య, రామం, దశరథ్‌రెడ్డి, రవిరెడ్డి, సర్వరావునాయుడు, రామక.....ష్ణ, చిన్న బోనంనాయుడు, జగదీశ్, వాసు, ఠాగూర్, రాము, మల్లేశ్వర్‌రావు, దుర్గాప్రసాద్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. బ్యాంక్ రీజనల్ హెడ్ శ్రీనివాసన్, మేనేజర్లు ఠక్కర్, హరి, సుబోధ్, సాయిప్రసాద్, వెల్త్ మేనేజ్‌మెంట్ అధికారులు విద్య, శైలజ, రెడ్డి, సాంబశివరావు,వెన్‌రావు, ఫణి, రాంబాబు, బాబర్, రామారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతాదారుల సమావేశంలో ప్రజలకు బ్యాంక్ యొక్క విధి విధానాలపై ప్రజలకు, బ్యాంక్ అధికారులకు ముఖ్య అతిథి పిఎస్ఆర్‌కె భగవాన్ పలు సూచనలు చేశారు.

# ప్రపంచం కీర్తించదగ్గ వ్యక్తి భారత ప్రధాని : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచం గర్వించదగ్గ నాయకుడని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ల ఆహ్వానం మేరకు,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్, కూకట్ పల్లి దేవ్ ఇస్తాన విల్లాస్ ,సురభి రవీందర్ రావు గారి నివాసానికి విచ్చేశారు, ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను ఆత్మీయంగా పలకరిస్తూ వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, భారత దేశాన్ని శక్తి వంతమైన దేశంగా మార్చి ,దేశ దశ దిశ ను మార్చి ,ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూసేలా చేసి ,భారతీయులందరూ గర్వ పడేలా చేయాలన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ గారి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, అలాగే విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే సురభి రవీందర్ రావు , చేన్నమనేని స్రవంతిలు ప్రజాసేవ నిర్వహిస్తున్నందుకు అభినందిస్తూ, రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో ముందుండాలని కాంక్షిస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి,బి జె పి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమా , మాజీ ఉపాధ్యక్షులు జి మనోహర్ రె, జన్వాడ సంగప్ప గారు, స్పోక్స్ పర్సన్ సుభాష్ గారు ,రంగారెడ్డి జిల్లా అర్బన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ గారు, కాంతారావు, వడ్డేపల్లి రాజు, డాక్టర్ నరేష్ కొరడాల, ఎల్ నరేందర్ రెడ్డి, గోపాల్ రావు గారు,కూకట్ పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలమండలిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలిలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్స్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో వెడ్డింగ్, దసరా సెలబ్రేషన్స్

SOUTH INDIA shopping mall

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పెళ్లిళ్ల సీజన్, విజయదశమి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని సౌత్ ఇండియా షాపింగ్ వారు తమ షోరూమ్స్‌లో కొనుగోలు దారుల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు. వాటిలో సూపర్ ధమాకా ఆఫర్స్, స్పాట్ గిఫ్ట్‌లో భాగంగా రూ.2,000 విలువ చేసే ప్రత కొనుగోలుపై ఆకర్షణీయమైన అక్కడికక్కడ, అప్పటికప్పుడు అనేక రకాల కానుకలను అందజేస్తున్నారు.అదే విధంగా రూ.4,335 విలువ చేసే కామాక్షి పట్టుచీరతో పాటు రూ.45లకే మరో చీర, రూ.4,995 విలువ చేసే పట్టుచీరతో పాటు మిక్సీగ్రైండర్ కానుకగా ఇస్తున్నారు. వీటితో పాటు మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, లీడింగ్ బ్రాండ్స్‌పై స్పెషల్ కాంబో ఆఫర్లు ఈ దసరా వేడుకల సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్‌లో కొనుగోలుదారుల కోసం వైవిధ్యభరితమైన కానుకల రూపంలో లభించడం విశేషం. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా నిర్వాహకులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

# దసరా నవరాత్రుల సందర్భంగా స్పాట్ గిఫ్ట్‌తో స్వాగతం పలుకుతున్న ఆర్.ఎస్. బ్రదర్స్

R.S. Brothers™
ANDHRA PRADESH | TELANGANA

హైదరాబాద్, మేజర్‌న్యూస్÷ రిటైల్ షాపింగ్‌లో ప్రత్యేక బ్రాండ్ సృష్టించుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్ వారు దసరా బ్లాక్ బస్టర్స్ గిఫ్ట్స్ పేరుతో కొనుగోలు దారులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్నారు. రూ.2,000 విలువ చేసే ప్రతీ కొనుగోలుపై విశేషమైన కానుకలను అందిస్తున్నారు. కొద్ది రోజులకు మాత్రమే పరిమితమైన ఈ మహత్తర అవకాశంలో భాగంగా రూ.4495 ఖరీదైన పట్టుచీరను కొన్నవారికి కేవలం రూ.45లకే మరో చీర కానుకగా అందజేస్తున్నారు. అదే విధంగా రూ.4995 ఖరీదు చేసే పట్టుచీరను కొన్నవారికి మిక్సీగ్రైండర్‌ను కానుకగా ఇస్తున్నారు. ఇదే కోవలో లేడీస్ వెస్ట్రన్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్‌పై అనేక రకాల ఆకర్షణీయమైన కానుకలు కొనుగోలు దారులకు తక్షణ కానుకలుగా అప్పటికప్పుడు అక్కడికక్కడ ఆర్.ఎస్. బ్రదర్స్ వారి షోరూమ్స్‌లో లభిస్తున్నాయి. ఆకర్షణీయమైన డిజైన్లు సరికొత్త వెరైటీలతో పండుగ కలెక్షన్, సరసమైన ధరలతో అద్భుతమైన ఆఫర్స్ మరియు స్పాట్ గిఫ్ట్‌లు దసరా వేడుకల కోసం పెద్ద ఎత్తున షాపింగ్ చేస్తున్నవారిని ఈ కానుకలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతను కూడా జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు గోదాం వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.

## ఆత్మ విశ్వాసం, రాజీలేని పోరాటంతో చదివితేనే విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో వుంటారు : ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు









హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):సీతాకోక చిలుక తన రూపాన్ని పొందడానికి వివిధ దశల్లో కష్టపడి చివరకు తన అందమైన రెక్కలతో గాల్లోకి ఎగురుతూ అందరికీ ఆనందాన్ని ఇస్తుందని, మనిషి కూడా వివిధ స్థాయిల్లో కష్టపడితేనే జీవితంలో రాణించి పదిమందికి ఉపయోగపడతారని ఒడిశాలోని గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ప్రొఫెసర్ వి. కృష్ణ కుమార్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ లో పీజీ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజ్మెంట్, పీజీ డిప్లొమా ఇన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ మేనేజ్మెంట్ రెండేళ్ల కోర్సు 2025-27 బ్యాచ్ లో కొత్తగా చేరిన విద్యార్థుల మోటివేషన్ క్లాసులను అయన బుధవారం ప్రారంభించారు. హార్వర్డ్ యూనివర్సిటైనా, మరో కాలేజైనా సిలబస్ అంతా దాదాపు ఒకేలాగా ఉంటుందని, నేర్చుకునే విద్యార్థిపైనే ఆ కాలేజ్ పేరు ప్రతిష్టలు పెరుగుతాయన్నారు, గతం మరిచిపోయి భవిష్యత్తు గురించి ఆలోచించాలని, నిద్రను, ఇతర వ్యాపకాలను కొంతకాలం పాటు త్యాగం చేసి ఆత్మ విశ్వాసంతో చదువులపైనే రాజీలేని పోరాటం చేస్తే ప్రతి విద్యార్థికి విజయం స్వంతమవుతుందని, సమాజంలో తాను ఉన్నతస్థానంలో ఉండటమే కాకుండా తల్లిదండ్రులకు కూడా మంచిపేరు తెచ్చినవారవుతన్నారు,

సమావేశ ప్రారంభంలో కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి, రామేశ్వర్ రావు మాట్లాడుతూ... ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో 2008 లో ప్రారంభించిన స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ద్వారా వందలాది మంది విద్యార్థుల జీవితాలు బాగుపడ్డాయన్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నీకల్ ఎడ్యుకేషన్ గుర్తింపుతో మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో మేనేజిమెంట్ సంబంధించిన పలు కోర్సులలో కూడా నిపుణులైన ఫ్యాకల్టీలు వున్నారని, విద్యార్థులు వీరి సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

సమావేశానికి హాజరైన మరొక అతిథి యూజీసీ నేషనల్ సెక్యూరిటీ స్టడీస్ ఎక్సపర్ట్ కమిటీ చైర్మెన్ డాక్టర్ రమేష్ కన్నెగంటి మాట్లాడుతూ... జీవితంలో క్రమశిక్షణ మాత్రమే మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. సమాజంలో అపరిమితమైన సవాళ్లున్నాయని, మంచి చదువులతో మాతృమూర్తికి, మాతృభూమికి సేవచేసే అవకాశం పొందాలన్నారు. ప్రతి విద్యార్థి శారీరక దృఢత్వంతో పాటుగా, మేధో దృఢత్వం, భావోద్వేగ దృఢత్వం, ఆధ్యాత్మిక దృఢత్వం పెంచుకున్నపుడు, ఆర్థిక దృఢత్వం సహజంగానే వస్తుందని, ప్లాన్ ప్రకారంగా చక్కగా చదువుకుంటే వాళ్ళ దశ,దిశ మారుతుందన్నారు.

రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి ఎం.సి, పాడ్లిన్ మాట్లాడుతూ... ప్రస్తుత విద్యారంగం విస్తృత స్థాయిలో వ్యాపించిందని, విద్యార్థి తమ చదువులతో పాటుగా డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్సెస్ వైపు కూడా చూడాలన్నారు. స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె, అశోక్ మాట్లాడుతూ.. ఉన్నతమైన జీవనాన్ని కోరుకునే విద్యార్థులు తాము చదువుల్లో నిమగ్నమైతే సాధ్యమవుతుందని, అందుకే ఎంపవర్, ఎంగేజ్, ఎలవేట్, ఎంబార్క్ పేగ విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. సమావేశంలో నూతన విద్యార్థులు వారి తలితండ్రులతో పాటుగా వివిధ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ వెంకటరెడ్డి, యు. విద్యాసాగర్, డాక్టర్ యు. ఎస్. జ్యోతి, అనితా అగర్వాల్, సాయి కష్8, సయ్యద్ అఖ్తర్, డాక్టర్ సాగర్, రామ కిషోర్, డాక్టర్ సింధు మెండ, అలిగ రాజు, డాక్టర్ రాజేశ్వరి, రమావత్ కిషన్, మురళి దాసరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంగరంగ వైభవంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం నేడు ఆధ్యాత్మికత, భక్తి, సాంప్రదాయ వైభవంతో నిండిపోయింది. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించబడగా, వేద మంత్రోచ్చారణల నడుమ వేదిక పుణ్యక్షేత్రంలా మారింది. ఈ మహోత్సవాన్ని పానిని ప్రభాత కన్య మహావిద్యాలయ వేద పాఠశాల ఆచార్యురాలు సవితా దేవి ఆధ్వర్యంలో శిష్యబృందం సాంప్రదాయబద్ధంగా నిర్వహించింది. యజ్ఞవేదిక వద్ద పూజా కార్యక్రమాలు, హవనాలు, మంత్రోచ్చారణలు జరుగగా, వాతావరణం పవిత్రతతో నిండిపోయింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఏన్. రామచంద్రరావు ప్రత్యేక అతిథిగా హాజరై మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ ఆరాధన అంటే కేవలం పూజాకార్యక్రమం మాత్రమే కాకుండా, శ్రామికులకు, వృత్తిదారులకు గౌరవం ఇవ్వడం అని పేర్కొన్నారు. చేతివృత్తుల కళాకారులు ఈ దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వెన్నెముకలని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ యజ్ఞ మహోత్సవాన్ని అడ్డూరి రవీంద్ర చారి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహోత్సవంలో భాగంగా విశ్వకర్మ కౌశిల్ యోజన కింద చేతివృత్తుల కళాకారులను ఘనంగా సత్కరించారు. వృత్తి ఆధారంగా జీవనం సాగించే కళాకారులు సమాజంలో ప్రతిష్టాత్మక స్థానాన్ని పొందాలని, వారి ప్రతిభను తదుపరి తరాలకు చేరవేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని మహోత్సవానికి విశిష్టత చేకూర్చారు. వారిలో డాక్టర్ సురేందర్, పూసాల బ్రహ్మచారి, గోవర్ధన చారి, రమణాచారి, భాస్కరాచారి, పి. రమణ, చంద్రశేఖర్, శ్రీపాద నరేష్, జి. ఉమాదేవి తదితరులు ఉన్నారు.అనంతరం కళాకారులకు సన్మానం చేసి, సాంప్రదాయ విలువలు, వృత్తి ఆధారిత ఆచార వ్యవస్థ కొనసాగింపుపై చర్చించారు. భక్తి, సాంప్రదాయం, గౌరవం సమన్వయంతో నిర్వహించిన ఈ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని భక్తిమయ వాతావరణంగా మార్చింది.

## భవిష్యత్ తరాల కోసం ఓజోన్ పొరను కాపాడుకోవాలి

### అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జాగృతి శిబిరం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భవిష్యత్తు తరాల మనుగల కోసం ఓజోన్ పొరను కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో యువత కీలకపాత్ర వహించాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొ. కే. పురుషోత్తం రెడ్డి అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ఖైరతాబాద్ లో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సూర్యుని నుండి వచ్చే హానికరమైన ఆల్ట్రా వైలెట్ కిరణాలనుంచి ఓజోన్ పొర భూమికి రక్షణ కవచంగా ఉంటుందని క్లోరో ఫ్లోరో కార్బన్లు, హైడ్రోక్లోరో క్లోరో కార్బన్ వంటి రసాయనాలు ఓజోన్ పొరను క్షీణింప చేస్తాయని ఫలితంగా చర్మ క్యాన్సర్, కంటి వ్యాధులు వస్తాయని ఉదాహరణలతో వివరించారు.ఉస్మానియా యూనివర్సిటీ పర్యావరణ విజ్ఞాన శాఖ సీనియర్ అసిస్టెంట్ ప్రొ. డాక్టర్ సాయ్యాద అజిమోనిసా మాట్లాడుతూ, సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచడం ద్వారా భూతలాన్ని తగ్గిస్తూ ఓజోన్ పొరను కాపాడేందుకు వీలవుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్ ప్రిన్సిపాల్ ప్రొ. బి. రాజేంద్ర కుమార్ అధ్యక్షత ఉపన్యాసం చేస్తూ సూర్యుని నుండి వచ్చే అతినిలిలోహిత కిరణాల ప్రభావం మానవాళిపై పడకుండా సంరక్షించేందుకు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను వినియోగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమెరికా చికాగో నుండి విచ్చేసిన అమీర్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్ మాట్లాడుతూ భూమిపై సకల జీవరాశులకు ప్రాణాలను కాపాడుతున్నది ఓజోన్ పొర అన్నారు. అంటార్కిటిక ప్రాంతంలో దెబ్బ తినడాన్ని 1975 సంవత్సరంలోనే శాసజ్ఞులు గుర్తించారని వివరించారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ, గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా పర్యావరణ పరిరక్షణ, ఓజోన్ ఓజోన్ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, కాలుష్య నియంత్రణలపై చేస్తున్న కార్యక్రమాలను తమ సందేశం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్ మహమ్మద్ ఆక్తేర్ షరీఫ్, శ్రీ. టీ. నవీన్ చందర్ రాజు, డాక్టర్ వి రాఘవేందర్, శ్రీ. వినాయక కుమార్, డాక్టర్ ఎన్. గిరిధర్, సిఎల్. రమేష్ కుమార్, డాక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి శ్రీ జి. వేణుగోపాల్ శ్రీ. బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రజాపాలన దినోత్సవంతో ఉద్యమ వీరులకు న్యాయం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఎల్బీ స్టేడియం సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ కార్యాలయంలో కూడా ఈ వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమయ్యాయి. చైర్మన్ శివసేనారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ, “దేశం మొత్తం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందగా, నిజాం పాలనలో ఉన్న తెలంగాణకు మాత్రం 13 నెలల తర్వాత, 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించింది. ఆ కాలంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం రైతులు, గ్రామీణ ప్రజలు చేసిన పోరాట ఫలితమే ఈ గడ్డకు స్వేచ్ఛను తెచ్చింది” అని గుర్తుచేశారు. అలాగే ఆయన, “కర్ణాటక, మహారాష్ట్రలో నిజాం పాలనలో ఉన్న ప్రాంతాలు అధికారికంగా జాతీయ జెండా ఎగురవేసి ఉత్సవాలు జరుపుకుంటుంటే, మన రాష్ట్రంలో మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన 10 సంవత్సరాల్లోనూ కూడా అధికారికంగా జాతీయ జెండా ఎగరవేయలేదు. ఉద్యమకారుల డిమాండ్లను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలకు గౌరవం ఇచ్చి సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరం” అని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి మాట్లాడుతూ, “క్రీడాకారులందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, కోచులు, సిబ్బంది, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రమాదకరంగా మారిన ఫుట్ పాత్‌లను తొలగించాలి

### -అధికారులకు, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ కాకతీయ నగర్ మెయిన్ రోడ్డు గౌరీ శంకర్ అపార్ట్ మెంట్ నుంచి దీన్ దయాళ్ నగర్ వరకు రోడ్డు విస్తీర్ణం కన్నా ఎక్కువగా ఇరువైపులా ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద ఫుట్ పాత్ లతో రోడ్డు ప్రమాదాలు పెరిగినందునా వెంటనే వాటిని తొలగించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆమె, కాలనీ వాసులు, స్థానికులు ఆహ్వానం మేరకు ట్రాఫిక్ ఎస్ ఐ సూర్య, జీహెచ్ ఎంసీ

మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్షణ్, ఏఇ నవీన్, సూపర్ వైజర్ వెంకటేష్ లతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇక్కడ గత ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ఏమో 5 మీటర్ల వెడల్పు, రోడ్ కు ఇరు వైపులా 6 మీటర్లు మొత్తం 12 మీటర్ల వరకు పెద్ద పెద్ద ఫుట్ పాత్ లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీంతో ఈ రోడ్ కుదించుకుని పోయి ఇరుకుగా మారింది. ఈ రోడ్ పై వెళ్ళే వారికి తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. ఫుట్ పాత్ లు పెద్దగా ఉండటంతో పాదచారులు, వాహనదారులకు అసౌకర్యంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కాలనీలో ఈ రోడ్డుపై ఆర్టీసీ బస్సులు నడిచేవి. ఫుట్ పాత్ కారణంగా బస్సుల రాకపోకలు కూడా ఇప్పుడు నిలిచి పోయాయని, సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరే టర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఈ ఫుట్ పాత్ లను వెంటనే తొలగించాలని, ఈ విషయమై గతంలోనే స్థానికులు తనకు వినతిపత్రం అందజేశారని కార్పొరేటర్, అధికారులకు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ...ఈ సమస్యను జీహెచ్ ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆయన ఆదేశాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేష్ యాదవ్, పంజా శ్రీనివాస్, సోమ నాథచారి,శివ, సమీప కాలనీల అధ్యక్షులు దశరథ్, బాలస్వామి,శివ ప్రసాద్ , దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి లక్ష్య సాధన దిశగా అన్ని శాఖలు పనిచేయాలి–జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లక్ష్య సాధన దిశగా జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతోకల్సి పనిచేస్తూ జిల్లాను ముందంజలో ఉంచాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రాంగణంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని జిల్లా అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి,కదిరవన్ పలానిలతోకల్సి ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాలాపన గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరికి ప్రజా పాలన దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారితోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తదితరులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్ నగర పర్యటనను ముగించుకుని ఢిల్లీకి వెళ్ళుతున్న సందర్భంగా బుధవారం బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర బి.జె.పి. అధ్యక్షులు రాంచందర్‌రావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్,డిఫెన్స్ ఉన్నతాధికారులు తదితరులు ప్రత్యేకంగా కేంద్ర మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.

లోపాముద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పాటు

### భూమి పూజ చేసిన చైర్‌పర్సన్ మాధవి లత



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్, సైట్–3, నాట్కో స్కూల్‌లో ప్రభుత్వ విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిసిన వెంటనే లోపాముద్ర చారిటబుల్ ట్రస్ట్, లతమ్మ ఫౌండేషన్ ద్వారా స్కూల్ విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో సుమారు రూ. 19 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకును ఏర్పాటు చేస్తున్నామని లోపాముద్ర చైర్‌పర్సన్ మాదవిలత బుధవారం బూమిపూజ చేసారు. ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ మన ప్రధాన మంత్రి మోదీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు తాగు నీటిని అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే లోపాముద్ర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నాట్కో స్కూల్‌లో మంచి లైబ్రేరీ, ఇంకా 9, 10 వ తరగతి విద్యార్థులకు, ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెంకటర్ ఇయర్ విద్యార్థులకు ఉచిత భోధన గణితం, ఐఐటి విద్యాబోధన కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యార్థులకే కాకుండా ప్రైవేటు స్కూల్‌కు పోయే పేద విద్యార్థులు కూడా నామ మాత్రపు ఫీజుతో ఐఐటి కోచింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. బోరబండలోనే కాకుండా ఇతర చోట్ల కూడా ఈ విద్యను అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు సేవ చేసుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## రాచకొండ కమిషనరేట్‌లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. అంబర్పేట్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన వేడుకల్లో సి పి సుధీర్ బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి డిసిపి పద్మజ, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, డిసిపి క్రైమ్స్ అరవిందు బాబు, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవు గరుక స్తంభం ప్రతిష్ఠలో పాల్గొన్న ఉప్పల





హయత్ నగర్, మేజర్ న్యూస్: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రసన్న మహంకాళి అమ్మవారి దేవాలయం గో సేవలో భాగంగా గోవు గరుక స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గోవు గరిక స్తంభం నీ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. గో మాత సేవలో అందరూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కొత్తపేట అధ్యక్షులు మాదూరి వాసు గుప్తా, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వనిత క్లబ్ ప్రెసిడెంట్ గుడిపాటి వేణమ్మ సెక్రటరీ పొట్టి సుదీప్నా ట్రెజరర్ బలుస వాసంతి, హరి ప్రసాద్, హనుమంత్ రావు, గోపి కృష్ణ, వాసు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో ప్రజా పాలన దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జానకి, డీటీ అనిల్ కుమార్, సిబ్బంది, పోలీస్ కానిస్టేబుళు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపులను ప్రజలు వినియోగించుకోవాలి

### కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి



బోరబండ, మేజర్‌న్యూస్ : పేద ప్రజలు ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్లలో నిర్వహించే హెల్త్ క్యాంపులను వినియోగించుకోవాలని రాష్ట్ర మహిళా కో–ఆపరేటీవ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమని హబీబా సుల్తానా అన్నారు. బుధవారం సైట్–3 మరియు స్వరాజ్ నగర్‌లోని ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్‌లో నిర్వహించిన హెల్త్ క్యాంపులకు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైట్ 3 పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి, పిహెచ్‌సి స్వరాజ్‌నగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాన్, మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రగతి నగర్ బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రగతి నగర్ పార్టీ అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవంగా జరపాల్సిందేనని అన్నారు. తెరాస ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎం ఐ ఎం పార్టీకి భయపడి తెలంగాణ విమోచన దినం పేరుతో అధికారికంగా జరుపకుండా ప్రజా పాలన అని కొత్త పేర్లతో చరిత్రను వక్రీకరించే విధంగా జరపటం అనేది సిగ్గు చేటన్నారు. ఆనాటి రజాకార్ల అరాచకాలకు, అమానవీయ చర్యలకు వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ప్రజల తెగువ గొప్పదని కొనియాడారు. బీజేపీ తెలంగాణాలో అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న ఖచ్చితంగా విమోచన దినంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఇన్ కాయిన్ సర్కిల్ వద్ద చౌరస్తాలో మోడీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డాక్టర్ ఎం ఆర్ ఎస్ రాజు, ప్రొఫెసర్ చంద్రమౌళి, శ్రీధర్ రెడ్డి, ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శులు మదన్ గౌడ్, సాయి కిషోర్, యువమోర్చా అధ్యక్షులు అనిరుద్ర, సీనియర్ నాయకులు సత్యనారాయణ, అశోక్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



దుందిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ కాలనీ 19 వార్డ్ మాజీ కౌన్సిలర్ బి. బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ దాసాంజనేయ స్వామి, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా హెూమము, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విశ్వకర్మ కమిటీ సభ్యులందరూ కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఆకృతి కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :ఆకృతి కన్స్ట్రక్షన్ ప్రభుత్వం భూమి ఆక్రమించుకొని రోడ్డు వేయడమే కాకుండా ప్రభుత్వ భూమి బోర్డును తొలగించి మట్టి పోసి లెవలింగ్ చేయడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ బాచుపల్లి ఎమ్మార్వో కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ గతంలో కమిషనర్, ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన తప్పుడు రిపోర్టర్ ప్రకారం చెరువు కట్టపైన 60 ఫీట్ల రోడ్డు మాత్రమే ఉంటే 100 ఫీట్ల అని రిపోర్ట్ ఇస్తూ ఆకృతికి వత్తాసు పలికారన్నారు. ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకొని రోడ్డు వేసుకోవడమే కాకుండా బోర్డును తొలగించి మొక్కలు నాటిన ఆకృతి కన్స్ట్రక్షన్ పై తక్షణమే చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ముఖేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.